అరకొర వసతుల్లో నిర్వహణ

- సొంత భవనాలు మంజూరయ్యేనా...
- 62 అంగన్‌వాడీ కేంద్రాలు
- సొంతభవనాలు -20
- ప్రభుత్వ, కమ్యునిటీ భవనాల్లో 33కేంద్రాలు
- అద్దెభవనాల్లో -9 కేంద్రాలు


కంసాన్‌పల్లిలో చిన్నారులతో సీడీపీఓ రోజా


కంసాన్‌పల్లి ప్రారంభానికి నోచుకోని అంగన్‌వాడీ భవనం

దామరగిద్ద: చిన్నారులకు పౌష్టికాహారం అందించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంతోపాటు వారి సర్వతోముఖాభివృద్ధికి పునాదులు వేసే అంగన్‌వాడీ కేంద్రాల వసతులు లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. సొంత భవనాలు లేక అసౌకర్యాలతో అద్దెభవనాల్లోని ఇరుకు గదుల్లో అంగన్‌వాడీ కేంద్రాలు కొనసాగుతున్నాయి.

అరకొర వసతుల్లో నిర్వహణ

సొంత భవనాలు లేని గ్రామాల్లో అద్దెకు లభించిన ఇళ్లలో కనీస వసతులు లేకున్న కాలం వెళ్లదీస్తున్నారు. పలు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు ఇతర సంక్షేమ భవనాల్లో గాలివెలుతురు సైతం లేని గదులు ఉన్నాయి. వీటికి తోడు చిన్నారులకు మల మూత్ర విసర్జనకు అరుభయటికి వెళ్లాల్సిందే. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో పెద్ద హాలుతోపాటు చిన్నారులకు గాలి వెలుతురు సోకేవిధంగా ప్రత్యేక గది, భోజనం చేసేందుకు విశాలమైన గది ఉండాలి.

మండలంలో ఇల్లా..

మండలంలోని 30 పంచాయతీల పరిధిలో 62రెండు అంగన్‌వాడి కేంద్రాలు ఉన్నాయి. వీటిలో వత్తుగుండ్ల తండాలో ఓ మిని అంగన్‌వాడీ కేంద్రం ఉండగా ఇటీవల దీన్ని అప్‌గ్రేడ్ చేశారు. వీటిలో 20కేంద్రాలకు సొంత భవనాలు ఉన్న వీటిలోను సరైన సౌకర్యాలు లేవు. ఇతర కమ్యూనిటీ భవనాల్లో అద్దెలేకుండా 33కేంద్రాలు కొనసాగుతున్నాయి. మరో తొమ్మిది కేంద్రాలు అద్దెభవనాల్లో కొనసాగుతున్నాయి.

ఏళ్లుగా నిర్మాణ దశలోనే..

మండలంలోని కంసాన్‌పల్లి, దామరగిద్ద, మొగుల్‌మడ్క రెండవ. కందెన్‌పల్లి 2వ కేంద్రం సొంత భవనాలు గత నేటికి ఉపయోగంలోకి రావడం లేదు. దామరగిద్ద మండల కేంద్రంలోని 3వ అంగన్‌వాడీ సొంత భవనం పూనదులకే పరిమితమైంది. ఉపాధి హామీ పథకంలో మంజూరైన ఈ భవనాలకు ప్రారంభంలోనే బెస్‌మెంట్‌లేవల్ వరకు పూర్తి చేశారు. ఇన్నాళ్లుగా పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌లకు సకాలంలో బిల్లులు అందక ఆలస్యమవుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.

సొంత భవనాల్లో సౌకర్యాలు

మండలంలో 20 కేంద్రాలకు సొంత భవనాల్లో బాత్ రూం, తరగతి గది వంటి సదుపాయాలున్నాయి. అద్దె, ఇతర ప్రభుత్వ భవనాల్లో కొనసాగుతున్న వాటిలో సౌకర్యాలను మెరుగు పరుచుకుంటున్నాం. గతంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో నాల్గు గ్రామాల్లో ఐదు కేంద్రాలు మంజూరు చేశారు. మొగుల్‌మడ్కలో కొత్త భవనం ఉపయోగంలోకి వచ్చింది. కందెన్‌పల్లి, కంసాన్‌పల్లి, బాపన్‌పల్లి కేంద్రాలు చివరి దశలో ఉన్నాయి. 33 కేంద్రాలు రెంట్‌ఫ్రీ భవనాల్లో కొనసాగుతున్నాయి.

- రోజా, సీడీపీఓ మద్దూర్ ప్రాజెక్టు

క్లుప్తంగా

వాహనాల తనిఖీ



మక్తల్: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న డిస్కౌంట్ చాలన్ల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఐ రాంలాల్ కోరారు. బుధవారం పట్టణంలోని నారాయణపేట క్రాస్‌రోడ్ వద్ద వాహనాలు తనిఖీలు చేపట్టి, పెండింగ్ చాలన్లను కట్టించారు. ద్విచక్రవాహనాలకు 80శాతం, ఫోర్ వీలర్లు, ఆటోలపై 60శాతం, లారీ, ఇతర భారీ వాహనాలకు 50శాతం రాయితీ ఉంటుందన్నారు. వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ తనిఖీలో ఎస్‌ఐ పర్వతాలు, ఎస్‌ఐ-2 అచారి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మైసమ్మ జాతర ఉత్సవాలు



దామరగిద్ద: మండల కేంద్రంలోని దామరగిద్ద, మద్దెల్‌బీడ్ గ్రామాల్లో మైసమ్మతల్లి ఆలయాల్లో జరిగిన జాతర ఉత్సవాలు బుధవారం ముగిశాయి. బుధవారం పోలిచల్లె కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక వంటకాలతో చేసిన నైవేద్యాలను సమర్పించారు. యువకులకు రెట్టపట్ల క్రీడలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

కూరగాయల సాగుపై అవగాహన కల్పించాలి

మరికల్: ఉద్యాన వనశాఖ అధికారులు కూరగాయల సాగుపై రైతులకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని రైతు సంఘం నాయకులు దండు శ్రీనివాస్‌రెడ్డి, భూనేడ్ వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ రైతులకు కూరగాయల సాగుపై అవగాహన లేక ప్రస్తుతం మార్కెట్‌లో వాటి ధరలు మండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సాధారణ పంటలు తప్ప రైతులు కూరగాయల సాగుపై దృష్టి పెట్టకపోవడం అధికారుల తప్పిదమేన్నారు. మండలంలో ప్రతి గ్రామంలో తోటల విస్తీర్ణ పెరిగేలా ఉద్యానవన శాఖ అధికారులు చొరవచూపాలని డిమాండ్ చేశారు.

భక్తులకు అన్నదానం



మరికల్: మండల కేంద్రంలోని హరిజన్‌వాడలో కర్రెమ్మదేవత బోనాల ఉత్సవాల సందర్భంగా బుధవారం గ్రామస్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు. ఈమేరకు ఆలయ నిర్వాహకులు రామస్వామి మాట్లాడుతూ.. కర్రెమ్మ దేవత విగ్రహాన్ని ప్రతిష్టించి ఏడాది కావడంతో పూజలు నిర్వహించి గ్రామస్తులకు అన్నదానం నిర్వహించామన్నారు. బాలకృష్ణ, మాసన్న, గోపాల్, శ్రీను, శివ, తిర్మలయ్య, నర్సింహులు పాల్గొన్నారు.

కార్యదర్శిపై చర్య తీసుకోవాలి

మరికల్: ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎలిగండ్ల గ్రామ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ మండల నాయకులు అనిల్‌కుమార్ బుధవారం ఎంపీడీఓ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యదర్శి ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు.

మసీదు భూమిని కాపాడండి

ఆత్మకూర్: కబ్జా కోరల నుంచి పీర్ల మసీదు భూమిని కాపాడాలని కోరుతూ మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి స్థానికులు వినతి పత్రం అందజేశారు. బుధవారం మూడో వార్డుకు చెందిన పీర్ల మసీదు నిర్వాహకులు గయాసుద్దీన్, వాకిటి పరశురాములు, పిట్టల శ్రీను, రాజు, నిరంజన్, ఖాజాపీర్ తదితరులు మక్తల్‌లో ఎమ్మెల్యేను కలిశారు. వినాయకనగర్‌లోని పీర్లమసీదుకు చెందిన ఇనాంభూమిలో తప్పుడు పత్రాలను సృష్టించి మున్సిపాలిటీలో నిర్మాణ అనుమతులను అక్రమంగా తీసుకున్నారని వివరించారు. అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.



పోస్టల్ పథకాలపై అవగాహన


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

మద్దూరు: మండలంలోని అచ్చంపల్లిలో మహబూబ్‌నగర్ డివిజన్ పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రజలకు పోస్టల్ శాఖలో ఉన్న పథకాలపై డీఓపీఎల్ఐ నారాయణగౌడ్ అవగాహన కల్పించారు. ఈ శాఖలో ఉన్న పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవై, ఎస్ఎస్ఏ, ఆర్‌పీఎల్ఐ, జీఏజీ పాలసీలపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా గ్రామస్తుల నుంచి ఆర్‌పీఎల్ఐ 4పాలసీలను చేయించారు. కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది బాలకిష్టయ్య, ఉమాకాంత్, నారాయణ, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

హిందూవాహిని ఆధ్వర్యంలో క్రీడాపోటీలు


కబడ్డీ పోటీల్లో గెలుపొందిన జట్టు

కోస్గి: జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణానికి చెందిన హిందు వాహిని సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని కళాశాల విద్యార్థులచే కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. బుధవారం కబడ్డీపోటీల్లో 20జట్లు పాల్గొంటాయని పేర్కొన్నారు. అలాగే ఈ నెల 12న 2 కేరన్ నిర్వహించి ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడకారులను బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. నిర్వహకులు పవన్, మణి, భరత్‌గౌడ్, రోహిత్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

అమరచింత: ఆత్మకూర్ మండలంలోని బాలకిష్టాపూర్‌కు చెందిన ఈశ్వర్‌నాయక్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండటంతో మెరుగైన చికిత్స కోసం రూ.1.25లక్షల ఎల్ఓసీని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఆర్థిక పరిస్థితి బాగోలేక కాలి ఆపరేషన్ కోసం ఇబ్బందులు పడుతున్న ఈశ్వర్‌నాయక్ పరిస్థితిని తెలుసుకొన్న ఎమ్మెల్యే ఆస్పత్రి అవసరాల కోసం సీఎంఆర్‌ఎఫ్ ఎల్ఓసీని మంజూరు చేయించినట్లు టీపీసీసీ అధికార ప్రతినిధి కేశం నాగరాజ్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో అనిత, మహేందర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, గంగియానాయక్, రహ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి సన్మానం



మద్దూరు: మండలంలోని బాలుర ఉన్నత పాఠశాలలో చదువుతున్న శివరామరాజు అండర్ 17రగ్బీ పోటీలలో జాతీయస్థాయిలో పాల్గొన్నారు. గత నెలలో ఒడిస్సాలో నిర్వహించిన రగ్బీ పోటీల్లో పాఠశాల నుంచి పాల్గొన్నట్లు పాఠశాల హెచ్‌ఎం వెంకట్‌రాంరెడ్డి తెలిపారు. పోటీల్లో పాల్గొని వచ్చినందున బుధవారం విద్యార్థిని సన్మానించి, అభి నందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

ఆత్మకూర్: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందిస్తున్నామని, మధ్యలో చదువు మానేసిన పిల్లలను బడులకు పంపాలని ఎంఈఓ భాస్కర్‌సింగ్ అన్నారు. బుధవారం మండలంలోని గ్రామాల్లో బడిబయట పిల్లల సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా సీఆర్పీ సౌమ్యరాణి ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించారు. అనంతరం గుంటిపల్లిలో హెచ్‌ఎం ఉమాశంకర్ ఆధ్వర్యంలో బడిబయటి పిల్లలను పాఠశాలలో చేర్పించారు.



సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిద్దాం


నారాయణపేటలో మహిళా టీచర్లను సన్మానిస్తున్న దృశ్యం..

నారాయణపేట రూరల్: తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిద్దామని పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మొల్గాన్ జనార్దన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మీపూర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన పూలే జయంతిలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా మండలంలోని ఆయా గ్రామాల్లో పలువురు మహిళా టీచర్లకు శాలువాతో సన్మానం చేశారు. అలాగే పట్టణంలోని మార్కెట్‌లైన్ పాఠశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ, బేటీ బచావో – బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు మొల్గాన్‌జనార్దన్, శంకర్‌నాయక్, రవికుమార్, సల్మాన్‌రాజ్, నారాయణరెడ్డి, కనకప్ప, ఇన్‌చార్జి హెచ్‌ఎం శశికళ, స్వప్న, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట: జిల్లా కేంద్రంలోని సీపీఎం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామరెడ్డి మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే అణగారిన వర్గాలకోసం అలుపెరుగని పోరాటం చేశారని కొనియాడారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్ బలరాం, బొమ్మన్‌పాడు బాల్‌రాం, మల్లేష్, భాస్కర్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పవన్, నాయకులు కనకప్ప పాల్గొన్నారు.

మక్తల్: పట్టణంలోని బుధవారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలోని ఉపాధ్యాయులు సాయిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎం.నర్సింహులు, గురుకుల ప్రిన్సిపాల్ రాములు, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్, బండారి వెంకటేష్, నర్సింహులు, శ్రీనివాస్, కృష్ణ, పృద్వీరాజ్, సురేష్, పరందరాములు, బండారు శేఖర్, హన్మంతు బాలకృష్ణ, సూర్యచంద్ర, సూర్యప్రకాష్, సూర్యచంద్ర, గణేష్ పాల్గొన్నారు.

నర్వ: మండలంలోని సావిత్రిబాయి జయంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం ప్రసన్నకుమారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పాఠశాలల హెచ్‌ఎంలు మల్లేష్ పాల్గొన్నారు.

దామరగిద్ద: మహిళా ఉపాధ్యాయురాలికి చదువుతో మహిళల సాధికారతకు నాంది పలికిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయిరావు పూలే సేవలు ఎనలేనివని హెచ్‌ఎం జ్యోతి అన్నారు. బుధవారం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మరికల్: సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా తీలేర్ ప్రాథమిక పాఠశాల్లో బుధవారం విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం హెచ్‌ఎం అనురాధ విద్యార్థులకు ఆమె జీవిత అంశాలపై క్విజ్‌పోటీలను నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారిని అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కృష్ణా: మండలంలోని ముడుమాల్, కృష్ణా, కున్సి ఉన్నత పాఠశాలతో పాటు ఖాన్‌దొడ్డి, చేగుంట తదితర గ్రామాల్లోని పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాగనూర్: మండల కేంద్రంలోని పాఠశాలలో సావిత్రిబాయి జయంతి సందర్భంగా హెచ్‌ఎం నర్సింహులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సుమత, శోభరాణి, హజారాఫాతీమ, సంధ్య, కళావతి, సునిత, ప్రేమ్‌నాథ్ పాల్గొన్నారు.

ధన్వాడ: మండలంలోని బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వెంకటేష్, రవియాదవ్, రాఘవేందర్‌నాయుడు, బాల్‌రాజు, బాల్‌రాజ్ పాల్గొన్నారు.


మక్తల్‌లో..


నర్వలో..


దామరగిద్దలో..

తైబజార్ నిర్వహణకు స్థల పరిశీలన

సాక్షి ఎఫెక్ట్..


దామరగిద్దలో స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

దామరగిద్ద: మండల కేంద్రంలో ప్రతి మంగళవారం నిర్వహించే తేబజార్ ఇరుకు స్థలంలో అసౌకర్యాల మధ్య కొనసాగడంపై గత బుధవారం 'సాక్షి' దినపత్రికలో 'సంత ఎవరికి పట్టదా! అనే శీర్షికతో ప్రచురితమైన విషయం పాఠకులకు తెలిసిందే. కాగా ఈ విషయమై కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పందించారు. ప్రచురితమైన 'సాక్షి' పేపర్ కటింగ్‌ను ఎండార్స్‌చేసి మండల తహసీల్దార్, ఎంపీడీఓలకు పంపిస్తు సమస్యను పరిష్కరించాలని అవసరమైన స్థలాన్ని గుర్తించాలని ఆదేశించారు. దీంతో తహసీల్దార్ నాగజ్యోతి, ఎంపీడీఓ శ్రీధర్ బుధవారం మండలంలో తేబజార్ నిర్వహణకు అవసరమైన స్థలాన్ని గ్రామ పరిసర ప్రాంతాల్లో పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీఈఓ ఉదయ్‌శంకర్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కోస్గి: సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను జిల్లా అధ్యక్షుడు శివరాములు బుధవారం పట్టణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్త్రీ జాతీ విద్యకోసం ఆమె చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రాములు, మహేష్, కృష్ణగౌడ్, సుదర్శన్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, మోహన్, రాములు, సాయప్ప పాల్గొన్నారు.


కోస్గిలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

కొనసాగుతున్న ప్రజాపాలన


మక్తల్‌లో దరఖాస్తులు పరిశీలిస్తున్న అధికారులు


లంకాల్‌లో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు


మద్దూర్‌లో..

మక్తల్: ప్రజా పాలనలో ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యమని ఎంపీడీఓ సద్గుణ అన్నారు. బుధవారం మండలంలోని లింగంపల్లి, ఖానాపూర్, ఉప్పర్‌పల్లి, సత్యవార్, అంకెన్‌పల్లి, గడ్డంపల్లి, దాసర్‌దొడ్డి గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలనలో ఆమె పాల్గొని మాట్లాడారు.. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే అర్హులైనా ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ బాల్‌రాంనాయక్ అన్నారు. బు ధవారం మున్సిపాలిటీలో 16వార్డుల్లో 1043దరఖాస్తులు స్వీకరించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రత్యేక అధికారి జాన్ సుధాకర్, తహసీల్దార్ సువర్ణరాజు, ఎంపీడీఓ సద్గుణ, సర్పంచ్ నర్సింహులు, ఎంపీఓ రహిమాత్, లింగంపల్లి సర్పంచ్ సుజాత, సర్పంచ్ త్రివేణి, ఎంపీటీసీ వెంకటయ్య, ఎంపీడీఓ లత చైర్‌పర్సన్ పావనీ, వైస్ చైర్మన్ అఖిలరెడ్డి, స్వేతారెడ్డి, పాల్గొన్నారు.

మద్దూరు: ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహ, వైస్‌ఎంపీపీ వెంకట్‌రెడ్డి ప్రజలకు సూచించారు. బుధవారం మండలంలోని చెన్వార్‌లో 368, దుప్పట్‌గట్‌లో 334, గోకుల్‌నగర్‌లో 502, జాధరావ్‌పల్లిలో 363, ఖాజీపూర్‌లో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. వీటితో పాటు ప్రజాపాలన నిర్వహించిన గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ చేపట్టినట్లు ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి తెలిపారు. 24 గ్రామాల్లో కలిపి ప్రజాపాలన దరఖాస్తులు 2,520, ఇతర దరఖాస్తులు 992 వచ్చినట్లు తెలిపారు.

ధన్వాడ: మండలంలోని బుధవారం దుదుగుతండాలో 193 దరఖాస్తులు, చికర్లగడ్డతండా 220, బుడ్డమర్రితండా 220, ముడుగులమల్లయ్యతండా 235, మంత్రోనిపల్లి142, యంనోనిపల్లి 228 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. నేటినుంచి 6 వరకు ఎక్కడైన గ్రామ సభలో దరఖాస్తులు ఇవ్వలేనివారు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు తమ దరఖాస్తులను అందజేయాలని ఎంపీడీఓ విజయలక్ష్మి తెలిపారు.

నర్వ: ప్రజాపాలన ద్వారా ప్రజల ఇబ్బందులు తీరనున్నాయని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసం చెన్నయసాగర్ అన్నారు. బుధవారం లంకాల్, జక్కన్నపల్లి గ్రామాల్లో తహసీల్దార్ మల్లారెడ్డి, ఎంపీడీఓ సుదర్శన్, స్థానిక సర్పంచ్ ఉమారాయిరెడ్డిలతో కలిసి ప్రజాపాలన దరఖాస్తులను ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజబాబు, కాంగ్రెస్ నాయకులు బీసం రవికుమార్ కోట్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.

మాగనూర్: ప్రజాపాలనలో మండలంలో అన్నిగ్రామాల ప్రజలు దరఖాస్తులు చేసుకోవాలని మండల ఎంపీడీఓ శశికళ కోరారు. ఈ సందర్భంగా బుధవారం మండలంలోని నేదరందొడ్డి, బైరంపల్లి గ్రామాల్లో ప్రజాపాలనను ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్పంచ్‌లు మంజుల, తార, తహసీల్దార్ సతీష్‌కుమార్, ప్రత్యేక అధికారి కృష్ణమచారి, ఎంపీఓ జైపాల్‌రెడ్డి, ఆర్ఐ శ్రీశైలం పాల్గొన్నారు.

అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణీ


ఆత్మకూర్‌లో..


ఆత్మకూర్: అయోధ్యలో నూతన రామమందిర ప్రారంభోత్సవం సందర్భంగా శ్రీరామచంద్ర ప్రభువు విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించి పండుగను జరుపుకోవాలని నాయకులు కోరారు. బుధవారం రామమందిర ట్రస్ట్ పంపిన అక్షింతలు పట్టణంలోని నేతాజీనగర్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించి అక్షింతలను పంచిపెట్టారు. 2024 జనవరి 22న అయోధ్యలో విగ్రహ ప్రతిష్ఠాపన జరిగే సందర్భంగా ఇళ్లల్లో పూజలు నిర్వహించేందుకు అక్షింతలను అందజేస్తున్నట్లు వీహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్ నాయకులు అశ్విన్‌కుమార్, తమ్మలి విజయ్, మాస్టర్‌బాలు, మ్యాడం శ్రీను, నర్సింహారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కొండాపురం రాము, కిషోర్, వెంకటేష్, లింగన్న, బాలకృష్ణ, బాలు, గాడిశేషు, రఘుయాదవ్, ఉన్నారు.

పిన్నంచర్లలో ఊరేగింపు..

శ్రీరాములవారి అక్షింతలను పిన్నంచర్లలో అభయంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భాజభజంత్రీల మధ్య తలపై పెట్టుకుని ఊరేగింపు నిర్వహిచారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మమచ్చేందర్, ఉపసర్పంచ్ మాసన్న, ఎస్ఆర్ఐ చంద్రశేఖర్‌రెడ్డి, నిర్వాహకులు భరత్‌సింహారెడ్డి, అశోక్‌యాదవ్, బ్రహ్మయ్య, నారాయణ్‌రెడ్డి, జగన్, శివశంకర్, గ్రామస్తులు ఉన్నారు.

పాన్‌గల్: అయోధ్యలో శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర (ట్రస్టు) ఆధ్వర్యంలో పూజించిన అక్షింతలను బుధవారం మండల కేంద్రంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపు నిర్వహించి ఇంటింటికీ పంచి పెట్టారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను తీర్థ క్షేత్ర కరపత్రం ప్రతి హిందువుల ఇంటికి చేరుస్తామని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. 2024 జనవరి 22న అయోధ్యలో విగ్రహ ప్రతిష్ఠాపన జరిగే సందర్భగా ఇళ్లలో పూజలు నిర్వహించేందుకు అక్షింతలు అందజేస్తున్నట్లు బీజేపీ నాయకులు పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మహాపూజ


కళశం ఊరేగింపులో మాలాధారులు

నారాయణపేట రూరల్: పట్టణంలోని సరాఫ్‌బజార్ బసవేశ్వరస్వామి ఆలయం వద్ద గురువారం అయ్యప్పస్వామి మహాపూజ ఘనంగా నిర్వహించారు. పట్టణ పురవీధుల గుండా స్వామివారి చిత్రపటంతో శోభాయాత్ర చేపట్టారు. అనంతరం పంచామృతాభిషేకం, మహామంగళహారతి పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తిగీతాలను ఆలపిస్తూ భజనలు చేపట్టారు. భక్తులకు అన్నదానం చేశారు. పలువురు 18 సార్లు మాల వేసిన స్వాములకు సన్మానం చేశారు. ఇక 41 రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజలు చేసిన స్వాములు శబరిమల వెళ్లేందుకు సిద్ధమయ్యారు.